తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
29 మార్చి 2024
పేజీలు : 08
Follow :



# లోక్ సభ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలి

**నల్లగొండ బ్యూరో, మార్చ్ 28, (జనం సాక్షి )** అంతర్ రాష్ట్ర సరిహద్దు జిల్లాల యంత్రాంగాల సమన్వయంతో లోకసభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని అంతరాష్ట్ర సరిహద్దు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులు పిలుపునిచ్చారు . లోకసభ ఎన్నికల సందర్భంగా అంతర్రాష్ట్ర సరిహద్దుల గుండా మద్యం, డబ్బు,విలువైనఆభరణాలు ,మత్తుమందు వంటి వాటి సరఫరాను నిరోధించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా అంతర్రాష్ట్ర జిల్లాల అధికారులతో సమన్వయంతో విజయవంతంగా నిర్వహించినట్లుగానే ఈ ఎన్నికలలో సైతం అదేవిధంగా పనిచేసి లోక్ సభ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు.గురువారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం, వాడపల్లి వద్ద ఉన్న ఇండియన్ సిమెంట్స్ సమావేశ మందిరంలో అంతర్ రాష్ట్ర సరిహద్దు జిల్లాల అధికారుల తో సమన్వయ సమావేశం నిర్వహించారు.

రెవిన్యూ ,పోలీస్ ఇతర జిల్లా స్థాయి ఉన్నతాధికారులు హాజరైన ఈ సమావేశంలో నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ, లోక సభ ఎన్నికలలో భాగంగా అంతర్రాష్ట్ర సరిహద్దులో నల్గొండ-పలనాడు జిల్లాల అంతర్ రాష్ట్ర సరిహద్దు లో 3 చెక్ పోస్ట్ లను ,నల్గొండ- సూర్యాపేట జిల్లాల సరిహద్దులో 7 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పది చెక్ పోస్ట్ లలో 7 శాఖల అధికారులతో నిరంతరం సీసీటీవీ కెమెరాలతో 24 గంటలు పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు.

ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో 4.5 కోట్ల విలువచేసే నగదు, మద్యం, విలువైన ఆభరణాలను సీజ్ చేయడం జరిగిందని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి సరఫరా చేసే డబ్బు మద్యం వంటి వాటిని సమర్థవంతంగా స్వాధీనం చేసుకోవడం జరుగుతున్నదని, ఈ ప్రక్రియను ఇలాగే కొనసాగించాలని,ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుండి మరిన్ని సీజర్లు పెరిగే అవకాశం ఉందని అన్నారు. చెక్పోస్టుల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యంగా ఉండవద్దని, ముఖ్యంగా కెనాల్ పాయింట్లు, నాగార్జునసాగర్ చివరి ఆయకట్టు ప్రాంతంలో నిఘా ఎక్కువగా ఉంచాలని, అలాగే కృష్ణా నది పరివాహక ప్రాంతంలో డబ్బు,మద్యం, మత్తు పదార్థాలు సరఫరా కాకుండా చూడాలని,ఇకపై చెక్పోస్ట్ సిబ్బంది మరింత సమర్థవంతంగా, జాగ్రత్తగా విధులు నిర్వహించాలని కోరారు.

సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల లో నిర్వహించినట్లుగానే లోక్సభ ఎన్నికలలో సైతం నల్గొండ ,సూర్యపేట, పలనాడు జిల్లాల యంత్రాంగం, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అన్ని శాఖల అధికారులు నడుచుకోవాలని, సూర్యాపేట జిల్లాకు సంబంధించి అన్ని చెక్ పోస్ట్ లలో **మిగతా 2లో..**

# కాసుల రమణ పై విచారణ

## వివరాలు సేకరిస్తున్న డీపిఓ కార్యాలయ అధికార వర్గాలు



**రఘునాథపాలెం, మార్చి 28, (జనం సాక్షి):** రఘునాథపాలెం మండల పరిధిలోని పాపటపల్లి గ్రామ కార్యదర్శి వెంకటరమణ అవినీతి బాగోతంపై డిపిఓ కార్యాలయ అధికార వర్గాలు విచారణ ప్రారంభించాయి. ఇప్పటివరకు అతను చేసిన అవినీతి, అక్రమాలు, గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ జరుగుతున్న పట్టించుకోకుండా వ్యవహరించిన తీరుపై వివరాలు సేకరిస్తున్నారు. దీంతోపాటు గతంలోనూ ఆయన వ్యవహార శైలి, పలుమార్లు విధుల నుండి తొలగించబడిన విధానం తదితర విషయాలపై సమగ్ర విచారణ జరుపుతున్నారు. ఇందుకు విచారణ అధికారిగా డివిల్పిఓ ప్రభాకర్ ను నియమించినట్లు తెలిసింది.. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన గాడ్ ఫాదర్ అంటు కాసుల రమణ సాగించిన వసూళ్ల దందా పై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం .. ఏయే కారణాలతో గతం లో రెండు సార్లు సస్పెండ్ అయ్యారు అనే విషయం పై లోతుగా సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది..విచారణ నివేదిక అందిన తర్వాత చర్యలు తీసుకునే అవకాశం ఉంది..

# సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు చేస్తే చర్యలు తప్పవు

## జిల్లా ఎస్పి చందనా దీప్తి



నల్గొండటౌన్, మార్చి 28(జనంసాక్షి) సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు చేస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోషల్ మీడియాలో విద్వేషకర, తప్పుడు పోస్టులు, మార్ఫింగ్ చేసి ఫోటోలు, రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై చట్ట ప్రకారంకే సులు నమోదు చేస్తామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రత్యేక సోషల్ మీడియా సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు తప్పుడు వార్తలు పెట్టే వారిపై ఐటి యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, ప్రజలు ఎవ్వరు నమ్మవద్దని సూచించారు. సామాజిక మాద్యమా లను వేదికగా చేసుకొని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసిన, షేర్ చేసినా వారి సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలన్నారు.సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

# ప్రతి ఒక్కరూ ప్రలోబాలకు లొంగకుండా ఓటు వెయ్యాలి

## ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్



నల్గొండటౌన్, మార్చి 28(జనంసాక్షి) రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు, నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచందర్ జలాశధన సమితి జాతీయ అధ్యక్షులు దుశ్చర్ల సత్యనారాయణ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కకళాశాల ప్రిన్సిపల్ డా. గన్ శ్యామ్ సూచించారు.సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమంలో భాగంగా గురువారం నల్గొండలోనీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుంచి పెద్ద గడియారం సెంటర్ వరకు మహిళలు, విద్యార్థినులతో కలిసి భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డా.కేశవులు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంఐన భారతదేశంలో కులం, మత, లింగభేదం తేడా లేకుండా రాజ్యాంగం అందరికీ సమానంగా ఓటు హక్కును **మిగతా 2లో..**

# పినపాక ఎమ్మెల్యే వాహనాన్ని తనిఖీ చేసిన ఎన్నికల అధికారులు



**పినపాక, మార్చి (జనంసాక్షి):** పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కారును గురువారం పోలీసులు, ఎన్నికల టీం అధికారులు ఈ.బయ్యారం చెక్ పోస్ట్ వద్ద తనిఖీ చేశారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి పినపాక మండలంకు తన వాహనంలో ఎమ్మెల్యే వస్తుండగా ఈ బయ్యారం క్రాస్ రోడ్డు వద్ద ఎన్నికల అధికారులు నిలిపి క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు.పోలీసు అధికారులు, సిబ్బందికి ఎమ్మెల్యే సహకరించారు. పోలీసుల విధులకు, ఎన్నికల డ్యూటీలో ఉన్న అధికారులకు ఎటువంటి ఆటంకం కలగకుండా వాహన తనిఖీకి ఎమ్మెల్యే పాయం సహకరించారు. పోలీసుల పనితీరుపై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. వారికి అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, సజావుగా పూర్తయ్యేలా చూడాలని సూచించారు.

# లోక్ సభ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలి

8 మంది అధికారులు 24 గంటలు పర్యవేక్షణ చేసేలా ఏర్పాటు చేయడం జరిగిందని, చెక్ పోస్ట్ ల లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

పలనాడు జిల్లా కలెక్టర్ శివ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికలను సమర్ధంగా నిర్వహించేందుకుగాను అంతర్రాష్ట్ర సరిహద్దు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకునే విధంగా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయడమే కాకుండా, సమాచారం ఎప్పటికప్పుడు చేరవేయాలని, సమస్యలపై స్పందించి తక్షణ చర్యలు చేపట్టే విధంగా చూడాలని, ప్రత్యేకించి అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల గుండా మద్యం, డబ్బు, విలువైన వస్తువులు సరఫరా కాకుండా సమన్వయంతో పనిచేసి అరికట్టాలని కోరారు.

నల్గొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి, సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, పల్నాడు ఎస్పి రవిశంకర్ లు మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులలో నగదు, మద్యం, మత్తు పదార్థాల వంటివి సరఫరా కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, మూడు జిల్లాల పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఎలాంటి సమాచారమైన ఒకరికొకరు చేరవేసుకోవాలని, రహదారులపై ఏర్పాటుచేసిన చెక్పోస్టతో పాటు, కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో నదిగుండా అక్రమంగా సరఫరా చేసే డబ్బు ,మద్యం, వంటి వాటిని అరికట్టేందుకు సైతం చెక్పోస్టులు ఏర్పాటు చేసి గుడుంబా వంటివి నిల్వ ఉంచకుండా ఎక్సైజ్ శాఖ ద్వారా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా జిల్లాల ఆధ్వర్యంలో అంతర్ ర్రాష్ట సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్పోస్టులు, ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు, ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న నగదు, మద్యం, విలువైన ఆభరణాలు, వాటి వివరాలను తెలియజేశారు.

అనంతరం మూడు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎక్సైజ్ , ట్రాన్స్పోర్ట్ ,సివిల్ సప్లై, ఇతర శాఖల అధికారుల తో కలిసి వాడపల్లి వద్ద ఉన్న అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ ను తనికి చేశారు. అంతేకాక అక్కడ నిర్వహిస్తున్న రిజిస్టర్లు, సౌకర్యాలను పరిశీలించారు. ఈ సమావేశానికి నల్గొండ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,పల్నాడు, సూర్యాపేట జిల్లాల రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, ఎక్సైజ్, జీఎస్టి, ట్రాన్స్పోర్ట్ తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

కల్లూరు, మార్చి 28(జనం సాక్షి)



కల్లూరు పట్టణంలోని పుల్లయ్య బంజర రహదారి వైపున రామా నగర్ కాలనీ సమీపాన వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెర సంఘం సంక్షేమ నిధులు ,దాతలు, భక్తులు అందించిన విరాళాలు. సుమారు పది లక్షల రూపాయలతో అత్యంతసుందరంగా నిర్మించిన నూతన ఆలయంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అశేష భక్తజనం సమక్షంలో శాస్త్రోక్తంగా సాంప్రదాయ బద్దంగా వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ భాజా భజంత్రీల తో అంగరంగ వైభవంగా గురువారం జరిగింది. నూతన ఆలయంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా ఇనగడప కు అప్పయ్య శాస్త్రి పర్యవేక్షణలో కల్లూరు కు చెందిన బ్రాహ్మణోత్తములు సౌమ్యత్రి రఘునాథచార్యులు చక్రవర్తుల రామానుజాచార్యులు, ప్రొద్దుటూరి సురేష్, ఆధ్వర్యంలో హెూమాలు పూజాది కార్యక్రమాలు నేత్రపర్వంగ. నిర్వహించారు. శ్రీ అభయాంజనేయ స్వామి ప్రతిష్ఠా మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం విఘ్నేశ్వర పూజ ,, పుణ్యాహవాచనం, మహా సంకల్పం, యంత్ర స్థాపనం, మూర్తి స్థాపనం, మహా పూర్ణాహుతి, తదితర పూజా కార్యక్రమాలు పలువురు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సుమారు మూడు వేల మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అభయాంజనేయ స్వామి ప్రతిష్ఠా మహోత్సవము కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొని ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు . అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మట్టారాగమయిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు, పసుమర్తి చందర్రావు, బొల్లం శ్రీనివాసరావు గౌడ్ , బొడ్డు తిరుపతిరావుగౌడ్, నోటి కృష్ణారెడ్డి, యాసా శ్రీకాంత్, బొల్లం రామారావు గౌడ్, బొల్లం ఉపేంద్ర గౌడ్, గుండ్ల రవీంద్ర గౌడ్, బందెల రాధాకృష్ణ,. పొన్నూరు వెంకటేశ్వరరావు,పలువురు పుర ప్రముఖులు రామా నగర్ కాలనీకి చెందిన ఆలయ నిర్వహ కమిటీ భక్త బృందం, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ప్రలోబాలకు లొంగకుండా ఓటు వెయ్యాలి

### ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్

కల్పించిందనీ చెప్పారు. రాజ్యాంగం కల్పించిన ఓటు అనే ఆయుధం ద్వారా మంచి నాయకున్ని ఎన్నుకుంటే భవిష్యత్తు బాగుంటుందన్నారు. పలాన వారికి వేయాలనో, ప్రలోబలకు లోంగో, ఎవరో చెప్పారని మీరు ఓటు వేయొద్దని విజ్ఞప్తి చేశారు. మీ ఆత్మ సాక్షిగా నైతిక ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థి, నచ్చిన నాయకుడికి ఓటు వేసి దేశ ప్రగతికి బాటలు వేయాలన్నారు. అభ్యర్థులు ఎవరు నచ్చని పక్షంలో నోటాకు ఓటు వేయాలని సూచించారు. ఎన్నికలలో అక్రమాల నిరోధానికి ప్రభుత్వ యంత్రాంగం తన వంతు ప్రయత్నం చేస్తున్నదని, పౌరులుగా మన బాధ్యతలు నిర్యహించి సక్రమ ఓటింగ్ కు, నైతిక ఓటింగ్ కు కృషిచేయాలన్నారు. అక్రమాల నిరోధం కోసం ఎన్నికల కమిషన్ తెచ్చిన సీ- విజిల్ అప్ డౌన్ లోడ్ చేసుకుని అక్రమాలపై మనం ఉన్న చోటు నుంచే పిర్యాదులు చేయవచ్చని వివరించారు. ఈ సందర్భంగా సీ-విజిల్ ఆప్ వినియోగం, పనితీరు పై వివరించారు.ఎన్నికల సంఘం ఈ ఎన్నికలలో 85 సంవత్సరాలు నిండిన ఓటర్లకు, దివ్యాంగ ఓటర్లకు హెూమ్ ఓటింగ్ సదుపాయం కల్పించిందని చెప్పారు. హెూమ్ ఓటింగ్ వేయాలనుకునే ఓటర్లు ఫామ్- 12 డి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని లేదా సాక్ష్యం యాప్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. పారదర్శకమైన ఎన్నికల కోసం యువత ముందుండాలని, ఈ ఎన్నికలలో వంద శాతం ఓటు వేద్దాం - దేశ ప్రగతికి బాట వేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అడ్వకేట్ కన్నెబోయిన ఉషారాణి. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి, దేవవాణి, యాదగిరి, రాజారాం, జ్యోతి, నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది. యాదగిరిరెడ్డి , మల్లేశం, వెంకటరెడ్డి, దుర్గ ప్రసాద్. వేణు , సమాచార హక్కు పరిరక్షణ సమితి జిల్లా కోఆర్డినేటర్ తుటిపల్లి అంజి. చింతపల్లి వెంకన్న, జె. హరిప్రసాద్. పి. శంకర్. రాంబాబు. అర్జున్ రాజేందర ప్రసాద్. సయ్యద్ అజమత్. స్కౌట్ నిర్వాహకులు నరహరి, విద్యార్థులు, అధ్యాపకులు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు

ఖమ్మం ఆర్సి,మార్చి28(జనంసాక్షి)



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సోదరి కుందారపు శ్యామల-శ్యాంసుందర్ ల కూతురు నిఖిత పెళ్లి తొగరు రమేష్ బాబు-రమాదేవిల కుమారుడు సందీప్ కుమార్ తో వరంగల్ లో గురువారం ఘనంగా జరిగింది.ఏనుమాముల మార్కెట్ రోడ్డు హరిహర ఎస్టేట్స్ సమీపాన శ్రీవైష్ణవి గార్డెన్స్ లో జరిగిన ఈ వివాహానికి వద్దిరాజు సోదరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరై నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు. వద్దిరాజు కమలమ్మ,వద్దిరాజు కిషన్-శశిరేఖ, వద్దిరాజు దేవేందర్ -ఇందిరమ్మ, వద్దిరాజు రవిచంద్ర -విజయలక్ష్మీ, వద్దిరాజు ఉమా మహేశ్వరి, వద్దిరాజు పెద్ద వెంకన్న-పద్మ, వద్దిరాజు శ్రీనివాస్, వద్దిరాజు శ్రీనివాస్ (గడ్డి), వద్దిరాజు ధీరజ్, సంగిశెట్టి రాంమూర్తి -పద్మ,శీలం లక్ష్మీలు అక్షింతలు వేసి నూతన వధూవరులు నిఖిత-సందీప్ కుమార్ లను ఆశీర్వదించారు.వధూవరుల తల్లిదండ్రులు శ్యామల-శ్యాంసుందర్, రమాదేవి-రమేష్ బాబు, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే, ఎంపీ రవిచంద్ర సన్నిహితులు సర్ధార్ పుట్టం పురుషోత్తం రావు, ఆవుల రామారావు,కూసం శ్రీని వాసులు, వేం రాంచంద్రారెడ్డి,వధువు పెదనాన్న,మాజీ కార్పోరేటర్ కుందారపు రాజేందర్, సమీప బంధువులు గుండ్లపల్లి జగదీశ్వర్,విశాల్ తదితరులు ఆశీస్సులు అందజేశారు.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన కృష్ణాపురం విద్యార్థిని హాని

మధిర ఆర్పి,మార్చి28(జనంసాక్షి)

జాతీయస్థాయి 33వ సబ్ జూనియర్ కబడ్డీ పోటీలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రం నుండి మధిర మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన విద్యార్థిని బోల్లేద్దు హనీ, దానవాయిగూడెం ఖమ్మం ,టిఎస్డబ్ల్యూఆర్సి స్కూల్ నందు 9వ తరగతి) ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం తెలియజేశారు.ఈనెల మార్చి 31 నుంచి ఏప్రిల్ 3 వ తారఖు వరకు బీహార్ రాష్ట్రం పాట్నా లో జరగబోయే 33 వ సబ్ జూనియర్ జాతీయ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ లో ఖమ్మం జిల్లా మధిర మండలం (మునగాల)కృష్ణాపురం కి చెందిన బొల్లెద్దు హనీ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు తరపున పాల్గొనేందుకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి %ఖ%. జగదీశ్వర యాదవ్ గారు ప్రకటించారు. ఈ సందర్భంగా హనీకి పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.



## బాండ్ల నగదు చెల్లింపులో జాప్యమెందుకు.....?

### ఆర్టిసి కార్మికుల మనో భావాలతో ఆటాడుతున్న యాజమాన్యం

### ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి అప్పారావు

ఖమ్మం అర్బన్,మార్చి28(జనంసాక్షి)

ఆర్టిసి యాజమాన్యం కార్మికుల పట్ల వివక్షా పూరిత ధోరణి అవలంభిస్తుందని బాండ్లకు సంబంధించిన నగదు చెల్లింపులో ఎందుకు జాప్యం జరుగుతుందని ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం బాండ్ల చెల్లింపుకు సంబంధించి రూ. 281 కోట్లను విడుదల చేసి 40 రోజులు గడుస్తున్నా కార్మికులకు నగదు ఎందుకు చెల్లించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజియన్ అత్యవసర సమావేశం గురువారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో జరిగింది. రీజియన్ కార్యదర్శి పిల్లి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాటి అప్పారావు మాట్లాడుతూ బాండ్ల చెల్లింపు విషయంలో ప్రభుత్వ వైఖరికి భిన్నంగా ఆర్టిసి యాజమాన్య వైఖరి ఉందని కొంత భాగాన్ని సీనియార్టి ప్రకారం చెల్లిస్తామని చెప్పినా ఒక్క పైసా కూడా చెల్లించలేదన్నారు. ఎందుకు చెల్లించడం లేదో యాజమాన్యం కార్మికులకు తెలియజేప్పాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. కార్మికుల మనోభావాలతో యాజమాన్యం ఆటలాడుతుందని ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అప్పారావు పిలుపునిచ్చారు. యాజమాన్యం స్పందించక పోతే ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. తొలిదశలో డిపో మేనేజర్లకు వినతి పత్రాలు అందజేస్తామని అప్పటికి యాజమాన్య వైఖరిలో మార్పు రాకపోతే ఆందోళన చెపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిపో అధ్యక్ష, కార్యదర్శులు డి. జగన్నాథం, వి. బుచ్చిబాబు, ఖమ్మం రీజియన్ పరిధిలోని డిపోల అధ్యక్ష, కార్యదర్శులు గోపాలరావు, నాగులమీరా, రఘురాం, రాంబాబు, ఆర్. నాగేంద్రసింగ్, కె. నాగభూషణరావు, రాయప్ప, సుందరం, రమణారావు, మధు, పవన్, లాజర్, హరినాథ్ బాబు, రమాదేవి, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎంఈఓ ప్రభాకర్

మధిర ఆర్సి,మార్చి28(జనంసాక్షి)

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని ఎంఈఓ వై ప్రభాకర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో నాలుగు ఫ్యాన్లు నాలుగు ట్యూబ్ లైట్లు చార్జింగ్ పెట్టేందుకు సాకెట్లు తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు అదే విధంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేసి అందులో నీళ్లు, విద్యుత్ సౌకర్యం ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా తాగునీరు సౌకర్యం ఏర్పాటు చేసే విధం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు జిల్లా కలెక్టర్ ప్రతి ప్రాథమిక పాఠశాలకి 25 వేల రూపాయలు ఉన్నత పాఠశాలకు లక్ష రూపాయలు అడ్వాన్సుగా మంజూరు చేయటం జరిగింది అన్నారు.

## మతాలకు అతీతంగా ఇఫ్తార్ విందు

ఖమ్మం బ్యూరో,మార్చి 28(జనంసాక్షి)



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఖురాన్ పారాయణం పూర్తి చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని. ఈ రోజు రుద్రంపూర్ లో కుల మతాలకు అతీతంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్ శాఖ అధ్యక్షుడు అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూఖురాన్ అవతరించిన మాసం రంజాన్ మాసం అని, ఖురాన్ మానవులందరి కోసం అవతరించిన గ్రంథం అని అన్నారు.రంజాన్ ఉపవాసాలు మనిషిని మంచి, మానవతా విలువలు కలిగిన మంచివారి మలిచే శిక్షణ ఇస్తాయన్నారు. ఖురాన్ బోధనలను ప్రతి ఒక్కరూ అనుసరించడం వల్ల సమాజంలో మానవుల మధ్య సఖ్యత ప్రేమానురాగాలు వెల్లివిరుస్తాయి. సమాజం లో శాంతి సామరస్యం వెల్లివిరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో షమీం,సోను, రబ్బానీ మసీదు ఇమామ్, మహిళా సభ్యులు పర్వీన్ , రాజేశ్వరీ, లలీతా, నర్సు దేవి, అరుణ, పద్మా పాల్గొన్నారు.

# ఖమ్మంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర మహాసభలు

### హాజరుకానున్న సిఎం, పలువురు రాష్ట్ర మంత్రులు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ

ఖమ్మం బ్యూరో,మార్చి288(జనంసాక్షి)




టియుడబ్ల్యూజె (ఐజెయు) మూడవ తెలంగాణ రాష్ట్ర మహాసభలు మే నెల చివరి వారంలో, ఖమ్మంలో జరగనున్నట్లు టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ తెలిపారు. ఈమహాసభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, అతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు రాష్ట్రానికి చెందిన ప్రముఖులు, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీలనేతలు, వివిధ వర్గాల ప్రముఖులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్రమహాసభల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక సమావేశం గురువారం స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగింది. జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ మహాసభల నిర్వహణకు సంబంధించి ఖమ్మం జిల్లాకు అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర మహాసభలు నిర్వహించడం ఖమ్మంలో ఇది మూడోసారి అని గతంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు రెండు సార్లు మహాసభలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మహాసభల నిర్వహణను పురస్కరించుకుని ఏప్రిల్ మొదటి –వారంలో సన్నాహక సమావేశం నిర్వహించనున్నామని దీనికి రాష్ట్ర కమిటీ బాధ్యులు హాజరవుతారని తెలిపారు. –మహాసభలలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కుల సాధన కోసం చర్చించడం జరుగుతుందని రాంనారాయణ తెలిపారు. ఖమ్మంజిల్లా ఎన్నో ప్రజా ఉద్యమాలతో పాటు చారిత్రిక మహాసభలకు ఆతిథ్యమిచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్ర మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు, జర్నలిస్టులు పూర్తి సహాయ సహకారాలను అందించి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కమిటీ బాధ్యులు ఎన్. వెంకట్రావు, ఖదీర్, టియుడబ్ల్యూజె (ఐజెయు) ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, నాయకులు నలజాల వెంకట్రావు, శివానంద,ఎం.పాపారావు చెరుకుపల్లి శ్రీనివాస్, కూరాకుల గోపి, వై. మాధవరావు, ఎస్ కె –మోహినుద్దీన్, తాళ్లూరి మురళి, నామ పురుషోత్తం, జనార్ధనాచారి, మేడి రమేష్, భవాని సింగ్, ఆలస్యం అప్పారావు, –ఏలూరి వేణుగోపాల్, కళ్యాణ్, రవికుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో మతోన్మాద శక్తులను కట్టడి చేయాలి..

### ఆవుల అశోక్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

ఖమ్మం ఆర్సి,మార్చి28(జనంసాక్షి)

దేశం ప్రశాంతంగా ఉండాలన్న కార్పొరేట్ దోపిడీని అడ్డుకోవాలన్న ప్రజలకు కనీస ప్రజాస్వామ్యమైన దక్కాలంటే ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ బిజెపిలను తిరిగి అధికారంలోకి రాకుండా అడ్డుకోవల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ అన్నారు గురువారం స్థానిక కారేపల్లి లో జరిగిన మండల స్థాయి ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ దేశమంతా అల్లర్లతో అల్లకల్లంగా మారుతుందని భవిష్యత్ తరాల మెదల్లో విష బీజాలు నాటే పని చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు 400 సీట్లు గెలిపిస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని ని సిగ్గుగా ప్రకటిస్తున్న వైనాన్ని దేశ ప్రజలు పరిశీలించాలని ఆయన కోరారు .మన ధర్మాన్ని తీసుకొచ్చి ఫ్యూడల్ పద్ధతులుప్రవేశపెట్టాలని బిజెపి ప్రయత్నిస్తుందని, నల్ల డబ్బు బయటికి తీసుకొస్తానన్న మోడీ తీసుకురాక పోగా అధికారంలోకి వచ్చాక అవినీతిని చట్టబద్ధత కల్పించి ఎలక్ట్రో బాండ్ల రూపంలో వేలకోట్లు కార్పొరేట్ వ్యక్తుల దగ్గర నుంచి దండుకున్నారని ఆయన అన్నారు . ఆకలి సూచికలు దేశం 120 స్థానంలో ఉందని హ్యాపీ ఇండిపెండెన్స్ లో కూడా 125 స్థానంలో దేశం ఉందని ఇంత దరిద్రమైన పాలన అందిస్తున్న మోడీ సిగ్గు పడకు పోగా విశ్వగురు అని గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన అన్నారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశభక్తి ప్రజాతంత్ర వామపక్ష విప్లవ పార్టీలన్నీ పాసిస్ట్ బిజెపి ను ఓడించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్ మండల నాయకులు ధరావత్ సక్రు పులకాని సత్తిరెడ్డి వద్దే వెంకటేశ్వర్లు బాలు బిక్కసాని భాస్కర్ రావుల నాగేశ్వరరావు రంగ్య, చల్ల రాజు తదితరులు పాల్గొన్నారు..




## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని మహమ్మద్ జావేద్

రఘునాథ పాలెం మార్చి 28 (జనం సాక్షి)



ప్రజల దాహార్తిని తీర్చేందుకు తారకరామా ఆటో నగర్ లో ఆధ్వర్యంలో 46వ డివిజన్ పరిధిలోని ఖమ్మం ఎన్ఫ్సిఐ రోడ్ వద్ద నూతనం గా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఖమ్మం నగర అధ్యక్షుడు పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాటసారుల దాహార్తి ని తీర్చేందుకు వేసవి కాలంలో చలివెంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు. ఇటువంటి సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న సొసైటీ బాధ్యులని ఆయన ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో బీసి సెల్ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు శంకర్ నాయక్, 46 వ డివిజన్ అధ్యక్షులు షేక్ రజి 48 వ డివిజన్ అధ్యక్షులు బోజెడ్లసత్యనారాయణ,రవీంద్ర, జాకీర్,తాళ్లూరి సాయికిరణ్ దాచేపల్లి మల్లయ్య టి శ్రీనివాస్ ఎం రమేష్ ఎస్.కె హిమంపాషా ఎస్.కె నజీర్ ,ఆటోనగర్ అధ్యక్షులు కేసు గాని రవి మహంకాళి మల్లికార్జున్ ఘంటా భీమయ్య, జాకీర్, సాయి, 27 వ డివిజన్ అధ్యక్షులు శ్రీశైలం,గంగవరపు శ్రీనివాసరావు దయ్యాల నాగేశ్వరరావు బండ రవి ఎమ్మే రామకృష్ణ తుపాకుల మధు మేకల అశోక్ సింగం తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రభ విలేకరిపై జరిగిన దాడికి టి యు డబ్ల్యూ జే (ఐజేయు) ఖండన

ఖమ్మంటౌన్,మార్చి28(జనంసాక్షి)

ఆంధ్రప్రభ దినపత్రిక లో క్రైం రిపోర్టర్ గా పని చేస్తున్న" నల్లి శ్యామ్" పై రౌడీ మూక చేసిన దాడిని టియుడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. గురువారం ప్రెస్ క్లబ్ లో జరిగిన అత్యవసర సమావేశం ఈ దాడిని తీవ్రంగా ఖండించి నిందితులపై చట్టరీత్యా కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేసిందిబుధవారం రాత్రి నల్లి శ్యామ్తన విధులను ముగించుకొని ధంసలాపురం లోని తన ఇంటికివెళ్తున్న సమయంలో కారుతో ఢీ కొట్టి,కత్తులతో పొడవడానికి గద్దల ప్రవీణ్ మరో నలుగురు రౌడీ షీటర్లు ప్రయత్నించారని,శవాన్ని మాయం చేస్తామని బెదిరించారని కమిటీ తెలిపింది.ఈ విషయం పై శ్యామ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా. తక్షణమే స్పందించిన పోలీసులు రౌడీ మూకల కారును వెంబడించి పాలేరు సమీపంలో ఇద్దరూ రౌడీ మూకలను అదుపులోకి తీసుకున్నారని వారు తెలిపారు .బోగస్ రుణాల పై నిజాలు నిర్భయంగా రాసిన నల్లి శ్యాం పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పారిపోయిన మిగిలిన వారిని కూడా వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ దాడి సంఘటనపై టి యు డబ్ల్యూ జే (ఐజేయు)రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే రాంనారాయణ మల్టీ జోన్ ఐజి రంగనాథ్ తో ఫోన్ లో మాట్లాడి శ్యాం పై జరిగిన దాడి సంఘటనపై తక్షణమే స్పందించి నిందితులను శిక్షించాలని కోరారు.టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఈ జరిగిన అత్యవసర సమావేశంలో యూనియన్ ముఖ్య, రాష్ట్ర , జిల్లా నేతలు, ఎలక్ట్రానిక్ మీడియా ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.

## ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

పల్లెర్ల ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు రవికుమార్ యాదవ్



ఆత్మకూర్(ఎం) మార్చి 28 (జనంసాక్షి) భువనగిరి పార్లమెంట్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మరియు సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన పల్లెర్ల గ్రామ ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు కన్నెబోయిన రవికుమార్ వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు నిరుపేదలకు ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటున్న జనం మెచ్చిన నేత చామల కిరణ్ కుమార్ రెడ్డి వారిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం అని తెలిపారు.

## హైవేపై నిత్యం కంకర

**ఇబ్బంది పడుతున్న వాహనదారులు, పాదాచారులు**
**అదుపుతప్పి క్రిందపడుతున్న ద్విచక్ర వాహనాలు**

దేవరకొండ మార్చి 28 జనంసాక్షి
దేవరకొండ పట్టణంలోని మెయిన్ రోడ్డుపై గత వారం రోజుల నుండి నిత్యం కంకర పడి ఉండడం పై వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఈ రోడ్డు గుండా వెళ్లే కంకర వాహనాలు సామర్థ్యానికి మించి కంకర వేసుకొని పోవడం వలన రోడ్డుపై పడుతుందని, ప్రతి రోజు మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బంది రోడ్డు ఊకే సమయంలో తీవ్ర అసౌకర్యం కలుగుతుందని తెలిపారు. దీనితోపాటు రోడ్డుపై కంకర ఉండడంతో వాహనాలకు బ్రేకులు పడక అదుపుతప్పి కిందపడి పలువురు గాయాల పాలైన సందర్భాలు ఉన్నాయి.ఇకనైనా సంబంధిత అధికారులు కంకర వాహనాలపై చర్యలు తీసుకోని ప్రజల భద్రతను కాపాడాలని పాదాచారులు, వాహనదారులు కోరుతున్నారు.



## నోటుబుక్స్, పరీక్ష ప్యాడ్స్ ఉచిత పంపిణి కార్యక్రమం

**పంపిణి చేసిన 320జు పీఎంజేఎఫ్ లయన్ కే వి ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు**




దేవరకొండ మార్చి 28 జనంసాక్షి
లయన్స్ క్లబ్ అఫ్ దేవరకొండ మిత్ర సారధ్యములో లయన్ పీఎంజేఎఫ్ లయన్ కేవీ ప్రసాద్ డీసీ నల్గొండ సహకారంతో లయన్స్ క్లబ్ అఫ్ దేవరకొండ మిత్ర అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి లయన్ అంకం చంద్రమౌళి, లయన్ కూరెళ్ల కృష్ణాచారి, మాకం మహేష్ సారధ్యములో పట్టణంలోని సంజయ్ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత పరీక్ష ప్యాడ్స్, నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంజయ్ కాలనీ కౌన్సిలర్ అంకూరి ప్రదీప్, ప్రధానోపాధ్యాయులు అంకూరి రాములు పాల్గొన్నారు.కౌన్సిలర్, ప్రధానోపాధ్యాయులు ప్రదీప్, రాములు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అఫ్ దేవరకొండ మిత్ర కార్యవర్గం,మా గురువు లయన్ అంకం చంద్రమౌళి మా పాఠశాల ను ఎన్నుకోవడం చాలా సంతోష కరమని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ మిత్ర సభ్యులు లయన్ చిలుకూరి వెంకటేశ్వర్లు, లయన్ వెంకటేశ్వర్లు,సహా ఉపాధ్యాయులు పావని స్థానికులు పాలుగోన్నారు.

### బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా

# ఎన్నికైన ఎస్ ఆర్ కె మూర్తి

### 59 ఓట్ల భారీ మెజారిటీ తో విజయం..

కోదాడ రూరల్. మార్చి 28
(జనం సాక్షి)




పటాకులు కాల్చి హర్షం వ్యక్తం చేసిన న్యాయవాదులు కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గా సీనియర్ న్యాయవాది శ్రీనివాసుల రాధాకృష్ణ మూర్తి (ఎస్ ఆర్ కె మూర్తి ) ఎన్నికయ్యారు. గురువారం కోదాడ బార్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఎన్నికలలో ఆయన 59 ఓట్ల మెజారిటీతో నాళం రాజన్న పై విజయం సాధించారు. మొత్తం 106 ఓట్లు పోల్ కాగా అందులో ఒక ఓటు చెల్లలేదు. ఎస్ ఆర్ కె మూర్తి కి 82 ఓట్లు రాగా రాజన్నకు 23 వోట్లు వచ్చాయి. అదే విధంగా క్రీడా కార్యదర్శిగా పోలురి హేమలత 18 ఓట్ల మెజారిటీ తో, 1వ కార్యవర్గ సభ్యుడు గా దొడ్డ శ్రీధర్ 8 ఓట్ల మెజారిటీ విజయం సాధించారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల అధికారి వెజెల్ల రంగారావు, ఉప ఎన్నికల అధికారి షేక్ జానీ పాషా, సహాయ ఎన్నికల అధికారి ఆవుల మల్లికార్జున రావు లు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గా ఎస్ ఆర్ కె మూర్తి విజయం సాధించడం తో న్యాయవాదులు తమ అభిందనలు తెలిపారు. బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు.

**నూతన కార్యవర్గం**

కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గా ఎస్ ఆర్ కె మూర్తి, ఉపాధ్యక్షుడిగా గట్ల నర్సింహారావు, ప్రధాన కార్యదర్శిగా చింతకుంట్ల రామిరెడ్డి, సంయుక్త కార్యదర్శి గా సరికొండ హనుమంత్ రాజు, కోశాధికారిగా కోడూరు వెంకటేశ్వర రావు, గ్రంథాలయ కార్యదర్శి గా మందా వెంకటేశ్వర్లు, క్రీడా కార్యదర్శిగా పోలూరి హేమలత, మహిళా ప్రతినిధిగా ఓరుగంటి ధనలక్ష్మి, కార్యవర్గ సభ్యులు గా దొడ్డ శ్రీధర్, సామా నవీన్ కుమార్, షేక్ నాగుల పాషా లు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి సీనియర్ న్యాయవాదులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, దేవబత్తిని నాగార్జున రావు, మేకల వెంకట్రావు, ఎలక సుధాకర్ రెడ్డి , పాలేటి నాగేశ్వర రావు, రామిశెట్టి రామకృష్ణ, పగడాల రామచంద్రా రెడ్డి, కాకర్ల వెంకటేశ్వర రావు, సాధు శరత్ బాబు,ఈడుల కృష్ణయ్య, గాలి శ్రీనివాస్ నాయుడు లు తమ అభినందనలు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతం జరిగేందుకు సహకరించిన న్యాయవాదులు అందరికీ ఎన్నికల అధికారులు తమ కృతజ్ఞతలు తెలిపారు.

## నామమాత్రంగా సర్వసభ్య సమావేశం ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి




కొండమల్లేపల్లి మార్చి 28 జనంసాక్షి :
కొండమల్లేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు ఈ సందర్భంగా ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సర్వసభ్య సమావేశంలో ఎలాంటి బిల్లులు తీర్మానాల పై చర్చ పెట్టలేదని అన్నారు ప్రజల సమస్యల పరిష్కారానికే సర్వసభ్య సమావేశం ఉంటుందని మండల కేంద్రంలోని అన్ని శాఖల అధికారులు, గ్రామాలలోని స్పెషల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొండమల్లేపల్లి మండల అభివృద్ధికి పాటుపడాలని కోరారు వేసవి కాలం కాబట్టి మండలంలో విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు స్పెషల్ అధికారులు గ్రామాలలో మౌలిక సమస్యలు తలెత్తకుండా గ్రామాలలో ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని అన్నారు ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించకుండా వైద్యాధికారులు అన్ని గ్రామాలలో పర్యటించాలన్నారు మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలని సూచించారు ఎన్నికల కోడ్ ముగిశాక మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించుకుందామని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పసునూరి సరస్వతమ్మ, ఎంపిడిఓ రాంరెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు లక్కీ దాస్ నాయక్, రాణి రాజు నాయక్, సీనియర్ అసిస్టెంట్ వినోద్, వివిధ శాఖల ఏఈలు, స్పెషల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కు ఓటేస్తే హామీలన్నీ కతమైనట్లే?



**రైతుబంధు రాలేదు- రెండు లక్షల రుణమాఫీ రాలేదు**
**4000 పెన్షన్ రాలేదు - కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం రాలేదు**
**వంద రోజుల పాలనలో ఎండిన వరి పొలాలు తప్ప ఏమీ కనబడడం లేదు**
**తెలంగాణను మళ్ళీ పదేళ్లు వెనక్కి తీసుకెళ్లిన ఘనత కాంగ్రెస్ ది?**

మర్రిగూడ, మార్చి 28, జనం సాక్షి:
పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ కు ఓటేస్తే హామీలన్నీ కతమైనట్లే? బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ అన్నారు, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో 420 తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అన్నారు, ప్రజలు కాంగ్రెస్ పార్టీ కుతంత్రం తెలవక ఓట్లేసి గెలిచినాక ప్రజల్ని పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుంది, తెలంగాణ ప్రజలు ఈ ఎన్నికలలో కాంగ్రెస్ కు ఓటు వేయకుండా బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తేనే కాంగ్రెస్ పార్టీ భయపడి హామీలన్నీ హామీలను పూర్తిచేసుకుని తప్ప, వందరోజుల పాలనలు కాంగ్రెస్ ఒకే ఒక హామీ నెరవేర్చిందని అది కూడా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మరి యొక్క హామీ కూడా నెరవేర్చలేదు, అన్ని ప్రాథమిక దశలోనే ఉన్నాయి పల్లెల్లో కరెంటు కష్టాలతో వరి పంటలు ఎండిపోతుంటే సీఎం రేవంత్ రెడ్డి అవేమీ పట్టించుకోకుండా ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నాడని ఆయన అన్నారు, తెలంగాణ ప్రజలు ఆలోచించి బిఆర్ఎస్ ను గెలిపించాలని ఆయన అన్నారు.

## డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో ఆరోగ్యము ,పారిశుధ్యం పై అవగాహన సదస్సు.



పాలకవీడు (జనంసాక్షి) :
మండలంలో,భవానిపురం డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో సంస్థ యాజమాన్య పర్యవేక్షణలో సమీప గ్రామాల మహిళలకు మరియు పాఠశాల విద్యార్థినులకు కర్మాగారం పాఠశాల ఆడిటోరియంలో ఆరోగ్యము,పరిశుభ్రత మరియు పారిశుధ్య అవగాహన సదస్సును సంస్థ వైస్ ప్రెసిడెంట్ యన్.శ్రీనివాస రాజు, మరియు చీఫ్ జనరల్ మేనేజర్ యస్.నాగ మల్లేశ్వర రావ్, ప్రారంభించి ఆరోగ్య%శీ% ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఇట్టి అవగాహన కారక్రమానికి నేరెడుచర్ల ప్రభుత్వ వైద్యులు పి.నాగిని విచ్చేసి సంభందిత విషయాల పైన మహిళలకు, విద్యార్థినులకు విలువైన ఆరోగ్య సంరక్షణ పద్ధతుల మీద మరియు పారిషధ్యం పై అవగాహన కలిగించారు.అనంతరం అవగాహన సదస్సులో పెద్ద యెత్తున పాల్గొన్న 200 మంది మహిళలు, విద్యార్థినులకు ఐరన్, క్యాల్షియం వంటి విలువైన విటమిన్లు, స్యానిటరీ లిక్విడ్, ప్యాడ్స్, సబ్బులు, న్యాప్కిన్స్, డెట్టాల్ లాంటి స్యానిటేషన్ వస్తువులతో కూడిన ఆరోగ్య సంరక్షణ కిట్లను పంపిణీ చేశారు.

### బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎంఏ మజీద్



రామన్నపేట, మార్చి 28 (జనంసాక్షి) రామన్నపేట బార్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం రామన్నపేట న్యాయవాదులు ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎంఏ మజీద్ ఉపాధ్యక్షుడిగా గాలి లింగయ్య ప్రధాన కార్యదర్శిగా కేమ రామదాసు సహాయ కార్య దర్శిగా దంతూరి సత్తయ్య లైబ్రరీ కల్చరల్ సెక్రటరీగా సుక్క శ్రవణ్ కుమార్ కోశాధికారిగా మామిడి వెంకట్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సంగిశెట్టి బాలరాజు, నోముల స్వామి, బి దినేష్ కుమార్, లను ఎన్నుకున్నారు ఎన్నికల అధికారిగా పంతంగి శోభన్ బాబు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పి యాదగిరి స్వామి, యాపాల కృష్ణారెడ్డి,కంపాటి యాదగిరి, దూసర్ల నరేంద్ర రావు, జినుకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంతు గౌడ్, బాసరాజు అశోక్ కుమార్, నకిరేకంటి మొగులయ్య, బర్ల డేవిడ్, పాల్వంచ జగతయ్య, యాదాసు యాదయ్య, ఏళ్ల శ్రీశైలం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ రామచంద్ర రెడ్డి మృతి పట్ల నాయకుల సంతాపం

**మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జడ్పిటిసి మామిడి అనిత అంజయ్య**

పెన్ పహాడ్ మార్చి 28 (జనం సాక్షి) : నారాయణ రామచంద్రారెడ్డి లేని లోటు కుటుంబానికి తీరని లోటు అని జెడ్పిటిసి మామిడి అనిత అంజయ్య అన్నారు, గురువారం మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామానికి చెందిన నారాయణ రామచంద్రారెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు ఆయన మృతి దేహం పై పూలమాలు వేసి కుటుంబానికి సంతాపం తెలిపారు సందర్భంగా మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ ఉద్యమంలో పనిచేసి బాల్యం పిల్లల హక్కు పిల్లలు ఉండే చోటు పాఠశాలని నినాదంతో అనేకమైన కార్యక్రమాలు చేపట్టిన వారు, చట్టాలపై గ్రామ గ్రామాన తిరిగి ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ మేమున్నా మంటూ పారా లీగల్ వాలంటర్ నేనున్నానంటూ పని చేశారు వయోవృద్ధులకు ఆసరాగా నిలిచి వయోవృద్ధుల హక్కుల కోసం పనిచేస్తున్న మహానీయుడు రామచంద్రారెడ్డి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి, సీఆర్పీఎఫ్ జిల్లా కన్వీనర్ జంపాల వెంకటేశ్వర్లు,



బిఆర్ఎస్ జిల్లా నాయకులు మామిడి అంజయ్య, సిఆర్పిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు గుద్దేటి వెంకన్న సిఆర్పిఎఫ్ మండల కన్వీనర్ వరకాల అంజయ్య, సీనియర్ సిటిజన్ మండల ఉపాధ్యక్షులు గజ్జెల ధర్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మోహన్ రావు మామిడి మైసయ్య ఒగ్గు సోమన్న, నాయకులు సుధీర్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, జగన్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

# త్రాగునీటి సమస్య లేకుండా చూస్తాం

**- ఎం.పి.డి.వో కందాల గిరిబాబు**

చిలుకూరు,మార్చి 28(జనంసాక్షి): మండలంలోని చిలుకూరు గ్రామ పంచాయితీలో గురువారం గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎం.పి.డి.వో కందాల గిరిబాబు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలు తెలుసుకోవడానికి గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గ్రామంలో మంచినీటి సమస్యలు, వీధి దీపాలు, అంగన్వాడి సెంటర్లకు సొంత భవనాల సమస్యలు ఉన్న గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలకు స్థలాలు గుర్తిస్తే కలెక్టర్ తో మాట్లాడి సొంత భవనాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఏప్రిల్ 1 నుండి ఉపాధి కూలీలకు రోజువారి వేతనం రూ. 300/- ప్రభుత్వం ఇస్తుందని కూలీలు ఎఫ్.ఏ లు ఇచ్చిన మార్కింగ్ ప్రకారం పని చేసుకోవాలని, 100 రోజుల పనిని కూలీలకు కల్పించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభకు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఎస్.కె షరీఫుద్దీన్, ఎం.పి.టి.సి రమణ నాగయ్య, బిల్లు కలెక్టర్ ధర్మయ్య, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధి హామీ సీనియర్ మేట్లు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.



# అక్రమ సంబంధం అప్పు ఎగ్గొట్టాలని కుట్రపూరిత ఉద్దేశంతో దారుణంగా మహిళ హత్య

**ముగ్గురు నేరస్తులను అరెస్టు చేసిన జిల్లా పోలీస్.**

**.కె.శివరాం రెడ్డి నల్లగొండ డియస్పీ**




నల్గొండ, మార్చి 28(జనంసాక్షి) నార్కట్ పల్లి మండలం ఔరవాణి గ్రామానికి చెందిన ముప్పిడి పిచ్చమ్మ %ఎ/శీ% లేట్ ఇస్తారి, వయస్సు 63 సం,అనే మహిళ కనుబడుట లేదని,మృతురాలి తమ్ముడు పందుల యాదయ్య గ్రామం పులిపల్పుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు తేదీ 22-03-2024 న, నార్కెట్పల్లి పోలీసు స్టేషన్ నందు ఉమెన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా తేదీ 24-03-2024 న, సాయంత్రం 4:30 గంటలకు మృతురాలి శవం ఔరవాణి గ్రామ శివారులో గల నక్రేకంటి అచ్చయ్య యొక్క వ్యవసాయ భూమిలో నీరు లేని గూనల బావి లో శవం కనుగొన బడింది. శవం తలకు బలమైన గాయం వుండడం తో, మృతు రాలి మేనల్లుడు మరియు బందువుల అనుమానం మేరకు నేరస్థుడు ఏ-1 సిలువేరు లక్ష్మయ్య ను విచారించగా, సదరు ఏ-1 లక్ష్మయ్య మృతురాలి తో శారీరక సంబందం కలిగియుండి, ఆమె వద్ద అప్పుగా రూపాయలు 1,50,000/- తీసుకొన్నాడు, ఆమె తరచుగా డబ్బులు తిరిగి ఇవ్వమని అడుగుచుండ గా ఇస్తానని దాట వేసేవాడు. అదేవిదంగా మృతురాలి వద్ద అప్పు పొంది తిరిగి ఇవ్వలేని వారు ఏ-2,నక్రేకంటి చంద్రమోహన్ తను కూడా మృతురాలితో గతం లో అక్రమ సంబందం కలిగివున్నాడు, తను కూడా మృతురాలి వద్ద 1,00,000/- రూపాయలు అప్పుగా తీసుకున్నాడు, తననుకూడా మృతు రాలు పదే పడదే తన డబ్బులు తనకు చెల్లించమని ఎక్కడ పదితే అక్కడ అడుగుచుండేది. మరియు ఏ-3నారబోయిన అంజయ్య గతములో మృతురాలి వద్ద 40,000 వేలు రూపాయలు అప్పుగా తీసుకున్నాడు మరియు తిరిగి చెల్లించాడు. కానీ మృతురాలు చెల్లించలేదని అబద్దం ఆడి ప్రమాణం చేయగా , పెద్దమనుసులు చెప్పిన విదంగా, బాదతో %ూా%-3మళ్ళీ 40,000 వేలు రూపాయలు చెల్లించినాడు. అప్పటినుండి ఏ-3 కూడా మృతురాలి పై పగ పెంచుకున్నాడు. ఒకరోజు ఏ-1 %శీ% ఏ-3 ఒకదగ్గర కూడి మృతురాలిని ఎలాగైనా చంపాలని మరియు దాని నుండి ఏ-1,ఏ-2 లు మృతురాలికి ఇవ్వ వలిసిన డబ్బులు మిగిల్చు కోవచ్చని ,ఏ-3 తాను తన పగ తీరుతదది అని బావించి, వారి పథకం ప్రకారం ఏ-1 తన అక్రమ సంబందం ను అడ్డు పట్టుకొని మృతు రాలిని ఔరవాణి గ్రామ శివారులో గల నక్రేకంటి అచ్చయ్య బావి వద్దకు రప్పించుకొని. కర్రలతో ముగ్గురు కొట్టి చంపి ఆమెపై నున్న బంగారం పూస్తేల తాడు మరియు లక్ష్మీదేవి బిల్లా మొత్తం 2.8 ఎం జి ఏ-1 తీసుకున్నాడు తరువాత దానిని అమ్ముకొని అందరూ పంచుకుందామని అనుకున్నారు. తదుపరి శవాన్ని నక్రేకంటి అచ్చయ్య నీరు లేని గూనల బావి లో పడవేసి సాక్షాలు లేకుండా చేయుటకు ప్రయత్ని%శీ%చ్చినారు. పై ముగ్గురు నేరస్తులు ఏ -1 %శీ% ఏ-3 లను తేదీ 28-03-2024 న పట్టుబడి చేయనైనది. మరియు కోర్ట్ ముందు హాజరు పరుచబడును.జిల్లా ఎస్పి శ్రీమతి చందనా దీప్తి, నల్లగొండ పర్య వేక్షనలో, కె. శివరాం రెడ్డి, డిఎస్పి, నల్గొండ అద్వర్యములో, కైగూరి నాగరాజు సిఐ నార్కెట్ పల్లి మరియు ఎస్సై యన్ అంతి రెడ్డి, నార్కెట్ పల్లి సిబ్బంది ,ఏ ఎస్ ఐ, ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ రాము, మధు, కానిస్టేబుల్ శివ అండ్ గిరి, తిరుమలేష్ ఇట్టి కేసును ఛేదించినారు.

# పార లీగల్ వాలంటర్ నారాయణ రామచంద్రారెడ్డి మృతి

**మృతదేహానికి పూలమాల వేస్తున్న జిల్లా అధ్యక్షుల యాతాకుల సునీల్**



పెన్ పహాడ్, మార్చి 28 (జనం సాక్షి ) : మండల పారా లీగల్ వాలంటరీ నారాయణ రామచంద్రారెడ్డి మృతి పట్ల ఆలిండియా పారలీగల్ వాలంటిర్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అద్యక్షులు యాతాకుల సునీల్ ఉపాధ్యక్షులు ఒగ్గు సోమన్నసంతాపం తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం న్యాయ పరంగా ప్రజలకు అందాల్సిన హక్కుల గురించి జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించారని, అన్యాయం జరిగిన వెంటనే స్పందిస్తూ వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన రామచంద్ర రెడ్డి లేకపోవడం చాలా బాధాకరమన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పారలీగల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుద్దేటి వెంకన్న, సిఆర్పిఎఫ్ జిల్లా కన్వీనర్ జంపాలవెంకటేశ్వర్లు నియోజకవర్గ ఇన్చార్జి మామిడి మైసయ్య, మండల కన్వీనర్ వరకాల అంజయ్యవాలంటీర్లు ,గౌసుద్దీన్, ,మోహన్ రావు, ధర్మారెడ్డి, డిఎల్ఎస్ఏ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు...

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, మార్చి 28 (జనంసాక్షి) మండల బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు గంజి బాలమని కూతురు వివాహము పట్టణ కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పోతరాజు సాయి, జాడ సంతోష్ యూత్ నాయకులు ఆవుల శ్రీధర్, జాల అమరేందర్ రెడ్డి, జడల శాంతి, పావురాల నరసింహ, కుక్కు సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తల అభీష్టం మేరకు నిర్ణయం

**అందరి అభిప్రాయాలతో భవిష్యత్ కార్యాచరణ**

**రెండు,మూడు రోజుల్లో రాజకీయ నిర్ణయాన్ని ప్రకటిస్తా**

**పిల్లి రామరాజు యాదవ్**

నల్గొండటౌన్, మార్చి 28(జనంసాక్షి) నల్గొండ పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో అసెంబ్లీ ఎన్నికల్లో తనను నమ్మికొని తన వెంట నడుస్తున్న కార్యకర్తల అభీష్టం మేరకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుని నిర్ణయం తీసుకుంటానని నల్గొండ నియోజకవర్గ ఏఐఎఫ్బి పార్టీ ఇంచార్జ్ పిల్లి రామరాజు యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభవిష్యత్తులో వచ్చే రాజకీయ పరిణామాలు, నిర్ణయాలపై కార్యకర్తల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు,గత అసెంబ్లీ ఎన్నికలలో నన్ను నమ్మి నా వెంట నడిచిన కార్యకర్తల మేలు ఎప్పటికీ మర్చిపోలేనిదన్నారు.అసెంబ్లీ ఎన్నికలలో ఎన్ని అడ్డంకులు ఎదురైన ధైర్యంగా ఎదుర్కొని ప్రజల్లోకి వెళ్లి దాదాపు 30 వేలకు దగ్గరగా ఓట్లను సంపాదించి ప్రజల హృదయాలను గెలుచుకోవడం కార్యకర్తల ద్వారానే సాధ్యపడిందని తెలియజేశారు.మన కార్యకర్తల భవిష్యత్ కోసం,మన ప్రజలందరికీ బాగు కోసం రాజకీయ నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు..అందుకే నా ఊపిరి లాగా నాతో ఉంటున్న మీ అందరి అభిప్రాయాల మేరకు నిర్ణయం తీసుకుంటాను.మీరు అందరూ దూర దృష్టితో ఆలోచించి, ప్రజలకు మరింత సేవ చేసి అండగా నిలబడేలా మన కార్యచరణ రూపొందించుకోవాలని కోరారు.నా ప్రాణ సమానమైన మీ అందరి నిర్ణయమే నాకు శిరోధార్యమని, మీ సలహాలు సూచనలు అనుగుణంగా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని వెల్లడించారు.కార్యకర్తల అభిప్రాయం మేరకు ఒకటి రెండు రోజుల్లో భవిష్యత్తు రాజకీయ నిర్ణయాన్ని వెల్లడిస్తానని ప్రకటించారు.కార్యకర్తలు మాట్లాడుతూ మీరు ఏ నిర్ణయం తీసుకున్న స్వాగతిస్తామని తెలిపారు. ప్రజల అభీష్టానికి అనుగుణంగా మనల్ని నమ్మి మన వెంట నడిచిన ప్రజలకు మంచి జరిగేలా నిర్ణయం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎస్ ఆర్ కె మూర్తి

## 59 ఓట్ల భారీ మెజారిటీ తో విజయం..



కోదాడ రూరల్. మార్చి 28(జనం సాక్షి)

పటాకులు కాల్చి హర్షం వ్యక్తం చేసిన న్యాయవాదులు

కోదాడ: కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గా సీనియర్ న్యాయవాది శ్రీనివాసుల రాధాకృష్ణ మూర్తి (ఎస్ ఆర్ కె మూర్తి ) ఎన్నికయ్యారు. గురువారం కోదాడ బార్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఎన్నికలలో ఆయన 59 ఓట్ల మెజారిటీతో నాళం రాజన్న పై విజయం సాధించారు. మొత్తం 106 ఓట్లు పోల్ కాగా అందులో ఒక ఓటు చెల్లలేదు. ఎస్ ఆర్ కె మూర్తి కి 82 ఓట్లు రాగా రాజన్నకు 23 వోట్లు వచ్చాయి. అదే విధంగా క్రీడా కార్యదర్శిగా పోలురి హేమలత 18 ఓట్ల మెజారిటీ తో, 1వ కార్యవర్గ సభ్యుడు గా దొడ్డ శ్రీధర్ 8 ఓట్ల మెజారిటీ విజయం సాధించారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల అధికారి వెజెల్ల రంగారావు, ఉప ఎన్నికల అధికారి షేక్ జానీ పాషా, సహాయ ఎన్నికల అధికారి ఆవుల మల్లికార్జున రావు లు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గా ఎస్ ఆర్ కె మూర్తి విజయం సాధించడం తో న్యాయవాదులు తమ అభిందనలు తెలిపారు. బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు.

**నూతన కార్యవర్గం...**

కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గా ఎస్ ఆర్ కె మూర్తి, ఉపాధ్యక్షుడిగా గట్ల నర్సింహారావు, ప్రధాన కార్యదర్శిగా చింతకుంట్ల రామిరెడ్డి, సంయుక్త కార్యదర్శి గా సరికొండ హనుమంత్ రాజు, కోశాధికారిగా కోడూరు వెంకటేశ్వర రావు, గ్రంధాలయ కార్యదర్శి గా మందా వెంకటేశ్వర్లు, క్రీడా కార్యదర్శిగా పోలూరి హేమలత, మహిళా ప్రతినిధిగా ఓరుగంటి ధనలక్ష్మి, కార్యవర్గ సభ్యులు గా దొడ్డ శ్రీధర్, సామా నవీన్ కుమార్, షేక్ నాగుల పాషా లు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి సీనియర్ న్యాయవాదులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, దేవబత్తిని నాగార్జున రావు, మేకల వెంకట్రావు, ఎలక సుధాకర్ రెడ్డి , పాలేటి నాగేశ్వర రావు, రామిశెట్టి రామకృష్ణ, పగడాల రామచంద్రా రెడ్డి, కాకర్ల వెంకటేశ్వర రావు, సాధు శరత్ బాబు, ఈధుల కృష్ణయ్య, గాలి శ్రీనివాస్ నాయుడు లు తమ అభినందనలు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతం జరిగేందుకు సహకరించిన న్యాయవాదులు అందరికీ ఎన్నికల అధికారులు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



ఆత్మకూర్ (ఎం) మార్చి 28 (జనంసాక్షి) : సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన మరియు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య సేవా అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షులు తవిటి వెంకటేశ్వర్లు మండల మహిళా ప్రధాన కార్యదర్శి తవిటి లక్ష్మి వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ నాయకులు కోరే చంద్రయ్య చిన్నం మల్లేశం ఒగ్గు కళాకారులు మల్గ శ్రీశైలం బండ సత్తయ్య బీసు శంకరయ్య పోలేపాక రాజయ్య పార్టీలో చేరారు ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యులు బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం మాజీ ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కట్టెకొల హన్మంతు గౌడ్ నోముల వెంకటరెడ్డి నాయకులు పైళ్ళ దామోదర్ రెడ్డి ఎలగందుల శ్రీను కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్ యూఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడే గుడ్ ఫ్రైడే

## క్రైస్తవులకు అత్యంత ముఖ్యమైన పర్వదినాల్లో ఒకటి

## నేడు ఎంతో బావోద్వేగం కలిగిన రోజు గుడ్ ఫ్రైడే

## గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపిన రెవరెండ్ కే. వేణు పాస్టర్

## సెంటినరి యం.బి జాయిన్ చర్చ్ మిషన్ కాంపౌండ్ దేవరకొండ



దేవరకొండ జనం సాక్షి మార్చి 28

ప్రేమ, దయ, కరుణ, జాలి ఇవన్నీ మనల్ని మరింత ఉన్నతంగా మార్చుతాయని . ఆ ప్రభువు ప్రేమ ఎప్పుడూ మనపై ఉండాలని సెంటినరి యం.బి జాయిన్ చర్చ్ మిషన్ కాంపౌండ్ దేవరకొండ రెవరెండ్ కే. వేణు పాస్టర్ అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలుపుతూ క్రైస్తవులకు అత్యంత ముఖ్యమైన పర్వదినాలలో గుడ్ ఫ్రైడే ఒకటని, ఈ రోజు ఎంతో భావోద్వేగం కలిగిన రోజని, ఏసుప్రభువుకు శిలువ వేసిన రోజుకు గుర్తుగా, అప్పట్లో ప్రజల కోసం నిలబడిన,ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడిన ఏసుప్రభు పై కక్షగట్టి అప్పటి పాలకులు అరాచకాలకు పాల్పడ్డారని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం క్రైస్తవులు గుడ్ ఫ్రైడే జరుపుకుంటారని అన్నారు. ఈస్టర్ (%ఙుఖర్‌వతీ%) పండుగకు ముందు ఇది నిర్వహిస్తారని . ఈ రోజున క్రైస్తవులు చర్చికి వెళ్లి ప్రార్థనలు చేస్తారని ఏసుప్రభువు త్యాగాలను స్మరించుకుంటారని తెలిపారు. గుడ్ ఫ్రైడే నాడు మాత్రమే కాదు ఎప్పుడూ మనమందరం ప్రేమ, దయ, మంచితనంతో ఉండేలా ఆ ప్రభువు ఆశీర్వదించాలని కోరారు. ప్రియమైన ప్రభువా ఈ ప్రపంచమంతా శాంతి, సౌభ్రాతృత్వాలతో మెలగాలని తెలిపారు.

# లిజర్నలిస్టులను ఐఎంఏ బెదిరించటం సరికాదు : టిడిపి

నేరేడుచర్ల (జనంసాక్షి) :ఇండియన్ మెడికల్ అసోషియేషన్ (ఐయంఏ) పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించడం, జర్నలిస్టులను అవమానించడం, బెదిరింపులకు గురి చేయటం సరైనది కాదని టిడిపి నల్గొండ పార్లమెంటు అధికార ప్రతినిధి ఇంజమూరి వెంకటయ్య విమర్శించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇందుకు బాధ్యులైన వారు ఎంతటి వారైనా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరంగా వచ్చిన పత్రిక స్వేచ్ఛను హరించడమే అవుతుందన్నారు. పత్రికా విలేకరులపై ఐఎంఏ చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని,లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల టీడీపీ కార్యదర్శి యడవల్లి వెంకటకృష్ణ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి ఉట్కూరి వేమన్ రెడ్డి



కొండమల్లేపల్లి మార్చి 28 జనం సాక్షి :

నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం ఈనెల 30న ఉదయం 11 గంటలకు హుజూర్ నగర్ నియోజకవర్గం మట్టపల్లి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి తెలిపారు ఈ నెల 30వ తేదీన నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్, మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు ఎన్నికల సన్నాహక సమావేశానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు కొండమల్లేపల్లి మండలం నుండి అన్ని గ్రామ పంచాయతీల ముఖ్య నాయకులు అందరూ పార్లమెంట్ సన్నాహక సమావేశానికి తరలిరావాలని తెలిపారు. 30వ తేదీన ఎమ్మెల్యే బాలునాయక్ క్యాంపు కార్యాలయం నుంచి 8గంటల వరకు చేరుకోవాలని కార్యకర్తలకు తెలిపారు. ఎంపీపీలు, జడ్పీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు విధిగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గా ఎన్నికైన సగ్గు సుగుణ



ఆత్మకూర్(ఎం) మార్చి 28 (జనంసాక్షి) ఆత్మకూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గా ఎన్నికైన వెన్నెల సంఘ బంధం అధ్యక్షురాలు సగ్గు సుగుణ వారికి నియామక పత్రం అందజేసిన ఏపిఎం పక్కిరయ్య ఆనంద్ సీసీ లోడి భాస్కర్ అనంతరం వారిని సన్మానించిన వెన్నెల సంఘ బంధం సభ్యులు ఈ కార్యక్రమంలో తవిటి పద్మ బండారి బాలమని సోలిపురం అరుణ పాశం వినోద పాశం సంధ్య కొల సరుప కొల ఆదిలక్ష్మి లోడి రోహిణి గట్టు అమృత వరికుప్పల రేణుక పోతాగని విజయ రామనర్సమ్మ పోలేపక సుశీల మాధ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట ఎంపీపీ రాజీనామా



రామన్నపేట, మార్చి 28 (జనంసాక్షి)

రామన్నపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కన్నెబోయిన జ్యోతి బలరామ్ తన పదవికి రాజీనామా చేశారు. గురువారం రాజీనామా పత్రమును జిల్లా పరిషత్ సీఈఓ కి అందజేయడం జరిగిందని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. నా రాజీనామాను సీఈఓ సానుకూలంగా స్పందించి ఆమోదించడం జరిగిందన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. నాలుగున్నర సంవత్సరాలు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో నా వంతు కృషిగా మండలంలో చాలా అభివృద్ధి పనులు చేసామని అన్నారు. ఇన్ని రోజులు నాకు సహకరించిన మండల ప్రజలకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎండుతున్న యాసంగిపంటలు ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు



గుండాల మార్చి 28 (జనం సాక్షి) :యాదాద్రి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామం, సకాలంలో వర్షాలు కురువకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి, పంటలు ఎండిపోతున్నాయి .పెట్టుబడి సాయంగా అప్పు తెచ్చి వేసిన పంట ఎండిపోవడంతో గుండాల మండలం అనంతరం గ్రామానికి చెందిన రైతులు దిక్కుతోచని స్థితిలో ప్రభుత్వం తమను ఆదుకోవాలని లేకుంటే ఆత్మహత్యలే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గడ్డం చంద్రయ్య ,శివరాత్రి స్వామి, కుమ్మరి కుంట్ల బక్కయ్య ,ఇట్టబోయిన మల్లయ్య, మారబోయిన బిక్షపతి, గడ్డమీది రామచంద్రు, శ్యామల సురేందర్ రెడ్డి ఇట్టబోయిన స్వామి , బాలెం నరసింహ, ఇట్టబోయిన పరమేష్ ,నెల్లుట్ల యాదయ్య, నాగరాజు, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ హయాంలోని బేడ బుడగ జంగాలకు న్యాయం

## బుడగ జంగం హక్కు దండు రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి హనుమంతు

రామన్నపేట, మార్చి 28 (జనంసాక్షి)



వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలోని బేడ బుడగ జంగాలకు న్యాయం జరిగిందని బుడగ జంగం హక్కు దండు రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి హనుమంతు గుర్తు చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ ఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు కులం సర్టిఫికెట్ ఆర్డిఓ ద్వారా కాకుండా ఎంఆర్వో ద్వారా ఇచ్చేవిధంగా జీఓ పాస్ చేయించాడని తెలిపారు.దాని వల్ల మా సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు ఫీజు రీయింబర్స్ మెంట్ ద్వారా చదువుకొని ఉద్యోగాలు సంపాదిస్తున్నారు అని అన్నారు.ఆ తర్వాత వచ్చిన ఏ ప్రభుత్వం మాకు న్యాయం చేయలేదని అన్నారు.ఇప్పుడిప్పుడే బుడగజంగాల్లో చైతన్యం పెరుగుతుందని బుడగజంగాలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వం గుర్తించి బుడగ జంగాలకు అసెంబ్లీ,పార్లమెంటు స్థానాల్లో కూడా అవకాశాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ఫలాలు బుడగ జంగాలకు కూడా అందాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని తెలిపారు.మా సామాజిక వర్గానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మోతె వెంకటేష్, మోతే యాదగిరి, ముగ్గు నరసింహ, చల్ల గంగ రాజు, కల్లెం నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# దర్జాగా దళారుల దందా !

గుండాల మార్చి 28 ( జనం సాక్షి) :

యాదాద్రి జిల్లా గుండాల మండలంలో వర్షాలు కురవక భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్లు బావులలో నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి ఎండిపోగా మిగిలిన పంటను అమ్ముకోవడానికి సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ఇంకా కొనుగోలు సెంటర్లు ప్రారంభించకపోవడంతో దళారుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఆరుగాలం పండించిన పంటను అమ్ముకోవడానికి వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ఇదే అదునుగా ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.2200 ఉండగా, దళారులు ఇదే అదునుగా క్వింటాకు రూ.1850 -1900 కే రైతుల దగ్గర కొనుగోలు చేస్తున్నారు. ఒక 40 కిలోల బస్తా వద్దకు ఒక కిలో చొప్పున కట్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే రైతులు ఒక క్వింటాలుకు రూపాయలు 300 నుండి 400 నష్టపోతున్నామని, ప్రభుత్వం త్వరగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పాలి..

తుంగతుర్తి మార్చి 28 (జనం సాక్షి)



పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ రెండు పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుంటుందని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ అధ్యక్షులు కాసర్ల గణేష్ అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని అన్నారు. టిఆర్ఎస్ బిజెపి రెండు ప్రజలను మోసం చేసే పార్టీ అని అన్నారు. ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ బిజెపి పార్టీని ప్రజలు ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గారు కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడే కార్యకర్తల కు న్యాయం జరుగుతుంది అనడానికి చామల కిరణ్ అన్న టికెట్ ఇవ్వడం నిదర్శనం అని అన్నారు. ఒక కాంగ్రెస్ పార్టీలో మాత్రమే యువత రాజకీయం లోకి రావాలి అప్పుడే మన రాష్ట్ర, దేశం అభివృద్ధి చెందడానికి అవసరం ఉందన్నారు. రాహుల్ గాంధీ గారి, మల్లికార్జున కార్గే గారి నాయకత్వ%శీ% లో దేశం తిరిగి అధికారం రావడం తప్పనిసరి అని అన్నారు. భువనగిరి పార్లమెంట్ లో 4లక్షలు మెజారిటీ తో గెలుపు కు ప్రతి కార్యకర్త ఒక సైనికుని గా పని చేయాలనీ కోరారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర శాసనమండలి చైర్మన్

నల్గొండ, మార్చి 28(జనంసాక్షి)

నల్గొండ పట్టణం ఎన్ ఎస్ ఆర్ కన్వెన్షన్ సెంటర్ లో దేవులపల్లి భాస్కర్ కుమార్తె దీక్షిత శశిధర్ మరియు సంస్థాన్ నారాయణ్ పూర్ మండలం గుడిమల్కాపూర్ గ్రామంలో బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఎర్ర యాదయ్య కుమార్తె మానస సుమన్ వివాహా కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, తనయుడు గుత్తా అమిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి ట్రాలీ ఆటో పల్టీ.. - ముగ్గురికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

బూర్గంపహాడ్ మార్చి 28 (జనంసాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సరిహద్దు (ఆంధ్ర) వేలేరు గ్రామం లో గురువారం ఉదయం ట్రాలీ ఆటో అదుపుతప్పి పల్టీకొట్టిన ఘటనలో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం బూర్గంపహాడ్ మండల కేంద్రం సమీపంలోని ఆంధ్రా సరిహద్దున ఉన్న వేలేరు ప్రాంతంలో అటుగా వస్తున్న ట్రాలీ ఆటో ఒక్కసారిగా అదుపుతప్పి పల్టీకొట్టింది. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలు కాగా అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో క్షతగాత్రులను స్థానికంగా ఉన్న యువత హుటాహుటీన బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రథమచికిత్స అనంతరం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## లక్ష ఓట్ల మెజారిటీతో భువనగిరి ఎంపీ సీటు కైవసం చేసుకుంటాం...

తుంగతుర్తి మార్చి 28 (జనం సాక్షి)



పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటామని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భువనగిరి ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ. చేశారు ఈ మేరకు వారు మాట్లాడుతూభువనగిరి కిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుటకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఎంపీ గెలుపుతోనే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. బిజెపి టీఆర్ఎస్ మాయమాటలు నమ్మవద్దని కోరారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రజాసంక్షేమాలు అమలు చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పెద్దబోయిన అజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ పెండెం రామ్మూర్తి యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ కొండరాజు అనిల్ రమేష్ పరుశు రాం మైనార్టీ సెల్ నాయకులు ఎంటి అబ్దుల్ అక్కినపల్లి నరేష్ దీప్లా నాయక్ బానోత్ బాలు మధు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నూకల సుదర్శన్ రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):





సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నూకల సుదర్శన్ రెడ్డి ఎన్నికయ్యారు.గురువారం జరిగిన సూర్యాపేట బార్ అసోసియేషన్ ఎన్నికల్లో జటంగి వెంకటేశ్వర్లుపై నూకల సుదర్శన్ రెడ్డి గెలుపొందారు ఉపాధ్యక్షులుగా ఎంఎన్ వరప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా డి.మల్లయ్య గెలుపొందారు.సంయక్త కార్యదర్శిగా పి.వాణి, కోశాధికారిగా డి.వీరేష్ కుమార్, గ్రంథాలయ కార్యదర్శిగా మొహమ్మద్ అబ్దుల్ లతీఫ్ ఎన్నికయ్యారు.క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా జె.చంద్రమౌళి, కార్యవర్గ సభ్యులుగా చంద్రమౌళి, సుంకర రవి, డి.వెంకట్ రెడ్డి,కె.వెంకటేశ్వర్లు తదితరులు ఎన్నికయ్యారు.సూర్యాపేట బార్ సోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన నూకల సుదర్శన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పోలబోయిన నరసయ్య యాదవ్, ఇతర న్యాయవాదులు అభినందించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిండిగ విజయ్, సాయి నేత, కరుణాకర్ రెడ్డి, దోరేపల్లి రమేష్, సోమేశ్వర్, దాసరి వెంకటేశ్వర్లు, పసల బాలరాజు, కోణం రఘురామయ్య,అనంతుల సందీప్, పత్తిపాక రాధాకృష్ణ, రాచకొండ యాదగిరి, గండూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఎన్నికల అధికారిగా జి.శ్రీనివాస్ వ్యవహరించారు.

## వెల్లంకి శివాలయానికి మ్యాట్ బహుకరణ

రామన్నపేట, మార్చి 28 (జనంసాక్షి)




ఎండాకాలం దృష్టిలో పెట్టుకుని వెల్లంకి శివాలయానికి భక్తులు గర్భగుడి చుట్టూ ప్రదక్షిణ చేసే సమయంలో ఎండలు బాగా ఉన్నందువల్ల ప్రదక్షణ సమయంలో భక్తులు కాళ్లు కాలి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెల్లంకి గ్రామానికి చెందిన దొమ్మాటి లింగారెడ్డి- సంధ్యా దంపతులు భక్తుల సౌకర్యార్థం మ్యాటును బహుకరించారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ అధ్యక్షులు వనం సత్తయ్య, సభ్యులు గంజి రంగయ్య, తాటిపాముల స్వామి, పోచబోయిన జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

## మూడు జిల్లాల అధికారులు సమన్వయంతో పని చేయాలి -జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):



లోక్ సభ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడానికి తమ పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.గురువారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వాడపల్లిలో ఇండియన్ సిమెంట్స్ సమావేశ మందిరంలో అంతర్ రాష్ట్ర సరిహద్దు సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో పల్నాడు జిల్లా అధికారులు తమ పూర్తి సహకారాన్ని అందించారని, వారికి ధన్యవాదాలు తెలిపారు.అదే విధంగా లోక్ సభ ఎన్నికలకు సూర్యాపేట జిల్లా అధికారులు కూడా తమ సహకారాన్ని అందిస్తారని తెలిపారు.ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టుల్లో ఎనిమిది శాఖల అధికారులు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ వాహనాలకు 360 డిగ్రీస్ కెమెరాలను అమర్చడం జరిగిందని, దీనిని కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. నగదు, మద్యం, మత్తు పదార్థాలు వాటి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు అంతర్ రాష్ట్ర సరిహద్దు వద్ద నిఘాను పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకునే విధంగా వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేయడమే కాకుండా తెలిసిన సమాచారాన్ని వెంటనే వాట్సాప్ లో పెడుతూ ఉండాలని తెలిపారు.రెండు జిల్లాల అధికారుల సహకారంతో గత ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించామని,ఈ ఎన్నికల్లో కూడా పూర్తి సహకారం అందించాలన్నారు .జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ జిల్లాలో నాలుగు బోర్డర్లలో చెక్ పోస్టులు ఏర్పాటు చేయడమైందని, అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా పరివేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడ కూడా ఫెర్రీకి పర్మిషన్ ఇవ్వడం లేదని, ప్రైవేట్ బోట్స్ ని కూడా నియంత్రించాలని పల్నాడు జిల్లా అధికారులను తెలిపారు.కొన్ని రకాల మద్యం రేట్లు తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్ర రాష్ట్రం కంటే తక్కువగా ఉన్నాయని, వీటిని రాష్ట్ర సరిహద్దులలో నిల్వలు చేయకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు ఒక కోటి 91 లక్ష రూపాయలు సీజ్ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, పల్నాడు కలెక్టర్ శివ, నల్గొండ ఎస్పి చందనా దీప్తి, అదనపు కలెక్టర్లు, నోడల్ ఆదికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు బాధితులకు ఇండ్ల స్థలాలు కోరుతూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

## - న్యూడెమోక్రసీ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు..

బూర్గంపహాడ్ మార్చి 28 (జనంసాక్షి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం గోదావరి వరద ముంపు బాధితులకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిలో వ్యవసాయ భూమితో పాటు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా కి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు గోదావరి ఉప్పొంగి వేలాది కుటుంబాలు నిరాశ్రయులుగా మిగిలిపోయారు. వారు ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రులు అనేక హామీలు ఇచ్చి ఒక్క హామీని కూడా నిలబెట్టలేని పరిస్థితికి నెట్టబడ్డారు. అదే క్రమంలో వందలాది రోజులు కూడు గూడు నీడ లేకుండా రోడ్లమీదనే నిరసనలు తెలియజేస్తూ చివరికి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాకు దిగితే కలెక్టర్ సర్వే కి రాసి ఇప్పిస్తామని చెప్పడంతో వారు ఆరోజు విరమించారు. ఈరోజు వారికి ఒక్క అధికారి కూడా సర్వేకి రాలేదు, పట్టించుకున్న నాధుడే లేడు కావున ఇప్పటికైనా బూర్గంపహాడ్ మండలంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని గోదావరి వరద ముంపు బాధితులకు సాగు చేసుకోవడానికి వ్యవసాయ భూమి, ఇల్లు కట్టుకోవడానికి ఇంటి స్థలం ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీగా కోరారు. ప్రభుత్వ భూమి వేలాది ఎకరాలు అనేకమంది భూస్వాములు వ్యాపారస్తుల చేతిలో ఉందని, వాటిని ప్రజలకు పంచి పెట్టాలని ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే చేయించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ముత్యాల సత్యనారాయణ, తారచంద్, రాంబాబు, ఆనంత రాములు, ముత్తయ్య, మనోజ్, రవి, వెంకటేశు, హాతిరాం, సరోజ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా చిర్ర రవికుమార్

**- జనరల్ సెక్రటరీ గా దాసరి కవిత ఎన్నికయ్యారు..**

**- చిర్ర రవికుమార్ మేదరమెట్ల శ్రీనివాసరావు చెరో ఆరు నెలలు కొనసాగింపు**

**- 45 ఓట్లకు గాను 43 ఓట్లు పోల్ అయ్యాయి..**

మణుగూరు, మార్చి 28 (జనంసాక్షి):





మణుగూరు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్ష పదవికి గురువారం జరిగిన ఎన్నికల్లో చిర్ర రవికుమార్ మేదరమెట్ల శ్రీనివాసరావులకు ఇరువురికి సమానంగా 16 ఓట్లు 16 ఓట్లు వచ్చాయి. దీంతో ఎన్నికల అధికారి టాస్ వేయగా చిరా రవికుమార్ టాస్ లో గెలుపొంది మొదటి ఆరు నెలలు అనగా ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు పదవి బాధ్యతలు నిర్వహించనుండగా అక్టోబర్ ఒకటవ తేదీ నుంచి మార్చి 31, 2025 వరకు మేదరమెట్ల శ్రీనివాసరావు అధ్యక్ష హోదాలో కొనసాగుతారు. జనరల్ సెక్రెటరీ పదవికి సరస్వతి దాసరి కవిత న్యాయవాదులు పోటీ పడగా దాసరి కవితకు 23 సరస్వతికి 19 ఓట్లు లభించాయి.దీంతో దాసరి కవిత జనరల్ సెక్రటరీ గా ఎన్నికయ్యారు ఒక ఓటు జనరల్ సెక్రటరీ పదవికి ఎవరికి వేయకుండా మురిగిపోయింది. బార్ అసోసియేషన్ ఎన్నికల్లో 45 ఓట్లకు గాను 43 ఓట్లు పోల్ అయ్యాయనీ ఎన్నికల అధికారి వెంకట రత్నం తెలిపారు.







# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి కోమటిరెడ్డి

నల్గొండ, మార్చి 28(జనంసాక్షి)

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గురువారం నల్లగొండ పట్టణంతో పాటు కనగల్ మండలం ధర్వేశిపురంలో జరిగిన పలు వివాహాలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.మంత్రి వెంట నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు కౌన్సిలర్లు, కనగల్ మాజీ జడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, కనగల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కూసుకుంట్ల రాజిరెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# పాయం అంటేనే అభివృద్ధి, అభివృద్ధి అంటేనే పాయం

**-పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం**

**-పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా కోట్ల నిధుల ప్రవాహం**

**-రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ అభ్యర్థి బలరాం నాయక్ దే విజయం..**

పినపాక, మార్చి 28(జనం సాక్షి):

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అన్నారు. ఎమ్మెల్యే పాయం రాకతో పినపాక మండల దశ మారిందని తెలిపారు. నిధుల వెంట నిధులు తెస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారన్నారు. పినపాక మండలంలో ఇప్పటివరకు సీఎం గ్రాంట్ నుండి 10 కోట్లు, ఎన్ఆర్ఈజీఎస్ నుండి 10 కోట్లు, బూర్గంపాడు నుండి దుగ్గినపల్లి వరకు ప్రధాన రహదారి మరమత్తులను నిర్వహించేందుకు 7 కోట్లు రూపాయల నిధులను మంజూరు చేపించారని అన్నారు. పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారన్నారు. గడపగడపకు కాంగ్రెస్ పథకాలు అందుతున్నాయన్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృషితో పార్లమెంటు ఎన్నికల్లో పినపాక నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలుపొందిస్తామన్నారు. పాయంమంటేనే అభివృద్ధి, అభివృద్ధి అంటే పాయమని కొనియాడారు. పినపాక నియోజకవర్గంలో పాయం కృషితో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి కోరిక బలరాం నాయక్ ను పినపాక నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలిపించబోతున్నామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో గంగిరెడ్డి వెంకటరెడ్డి, గట్ల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కృష్ణంరాజు, బండారు సాంబయ్య, తోకల కేశవులు, ఎస్టి సెల్ అధ్యక్షులు యలం బుజ్జిబాబు, వారా శంకర్, కొండేరు సంపత్, టైలర్ శంకర్, అచ్చ నవీన్, కొంపల్లి నగేష్, బండారు రామచంద్రయ్య, తాళ్లూరి కాంతారావు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

